క్లుప్తంగా

పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలి


నూతన కమిటీని సన్మానించిన నాయకులు

రాయికల్: పద్మశాలీ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. పట్టణ పద్మశాలీ యువజన సంఘం కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామల్ల సతీష్, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సత్యనారాయణ, సింగని సతీశ్, ప్రధానకార్యదర్శిగా ఆడేపు రాజీవ్, సంయుక్త కార్యదర్శిగా అనుమల్ల చంద్రతేజ, సంయుక్త కార్యదర్శిగా గంట్యాల ప్రవీణ్, కోశాధికారిగా బొమ్మకంటి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ సంఘ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, హన్మాన్ ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం,నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


హన్మాండ్లును సన్మానిస్తున్న నాయకులు

మల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు అన్నారు. మండలంలోని పాతదాం రాజుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం హామీలన్నింటిని అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కోడిసెర్ల గంగరాం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజరెడ్డి, బీసీ యువజన సంఘాల నాయకులు వాసం నాగరాజు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతీ శనైశ్చర ఆలయంలో విషు పండగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.అధ్యక్షుడిగా అంబటి శ్రీనివాస్ గురుస్వామి, కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. వారికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎన్నికల అధికారులు, ఆలయ గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పాలెపు రాము శర్మ, ఎన్నికల అధికారులు పోతని ప్రవీణ్ కుమార్, ఆకుల రాజేశ్ గురుస్వాములు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వార్షికోత్సవ సంబరాలు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాలటౌన్: పట్టణంలోని జ్యోతి ఐఐటి అకాడమీలో ఆదివారం జరిగిన వార్షికోత్సవ సంబరాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో జరిగి వేడుకల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి శ్రీధర్‌రావు, పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్‌రావు, రమాదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఔరా అనిపించాయి. కార్యక్రమంలో మౌనికారావు, రజితారావు,అజిత్‌రావు, సుమన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల: పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేశం, పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద, ఉపాధ్యాయులు, వివిధ కళాశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



పొలాస పరిశోధన స్థానంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు


జగిత్యాల ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో అధికారుల నివాళి


మెట్‌పల్లిలో ఎమ్మెల్యే సంజయ్ నివాళి

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

జగిత్యాలరూరల్/జగిత్యాలఅగ్రికల్చర్/ జగిత్యాలజోన్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/ మెట్‌పల్లిరూరల్/పెగడపల్లి /మల్లాపూర్/కథలాపూర్ /ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/రాయికల్/మేడిపల్లి /మల్యాల: నవభారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం, పట్టణాలు, మండల కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీలు, యువజన సంఘాల కార్యాలయాలు, గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగ రచనలో అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, యువజన సంఘాల నాయకులు, అంబేడ్కర్ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


కోరుట్లలో నాయకుల నివాళి


రాయికల్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో..


నివాళి అర్పిస్తున్న అదనపు ఎస్పీ వినోద్‌కుమార్, పోలీసులు


సారంగాపూర్‌లో నాయకుల నివాళి


మల్యాలలో..


మల్లాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు


పెగడపల్లిలో నివాళి అర్పిస్తున్న జెడ్పీటీసీ, దళిత సంఘాల నాయకులు


ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో నాయకుల నివాళి


ఆత్మకూర్‌లో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు


కథలాపూర్ మండలం ఇప్పపెల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో నాయకులు


భీమారం మండల కేంద్రంలో..


జగిత్యాలరూరల్: తిమ్మాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

మట్టి పరీక్షలతో భూమికి బలం

- అవసరం మేరకు ఎరువులు వాడితేనే మేలు
- పరీక్షలకు ఇదే అనువైన సమయమంటున్న అధికారులు
- గ్రామాల్లో రైతులకు ఉచితంగా అవగాహన


మట్టి పరీక్షిస్తున్న అధికారి

గొల్లపల్లి: పంటలు సాగుచేసే రైతులు మేలైన దిగుబడి సాధించాలంటే భూమి సారవంతంగా ఉండాలి. అయితే ఏ భూమిలో ఎంత మేరకు పోషకాలున్నాయనే విషయం భూసార పరీక్షలతోనే తేలిపోతుంది. భూములు ఖాళీగా ఉన్నందునా భూసార పరీక్షలకు ఇదే సరైన సమయమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ మట్టి నమూనాల సేకరణ, పరీక్షల ఆవశ్యకతను వివరిస్తున్నారు.

అవగాహన లేక...

నేలలో అనేక పోషకాలుంటాయి. కానీ పంటల దిగుబడి కోసం వ్యాపారులపైనే ఆధారపడుతున్న పలువురు రైతులు అదనంగా సేంద్రియ, రసాయనిక ఎరువులను వాడుతున్నారు. తద్వారా సాగు ఖర్చు పెరగడమే కాక నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతుంది. ఇలా జరగొద్దంటే ప్రతి రైతు 2–3 ఏళ్లకోసారి భూసారాన్ని తెలుసుకోవాలని, తద్వారా అవసరమైన ఎరువులు వాడితే ఫలితం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలో మొక్కకు కావాల్సిన పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలిసిపోతుంది. సమస్యాత్మకమైన భూములుంటే వాటిని సవరించుకునే విధానాలు తెలుసుకోవచ్చు.

ఆసక్తి చూపని రైతులు

భూసార పరీక్ష మాత్రమే కాకుండా నీటి పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అయితే రైతులు భూసార పరీక్షలపై అంతగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు మట్టి నమూనాలు 525, నీటిపరీక్షలకు సంబంధించి 185 నమూనాలే అందాయని అధికారులు తెలిపారు. ఇప్పటికైనా రైతులు భూమిని కాపాడుకునేందుకు భూసార పరీక్ష తప్పక చేయించుకోవాలని సూచిస్తున్నారు.

మేలు జరుగుతుందని..



భూసార పరీక్షలతో మంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయాధికారులు తెలిపారు. పరీక్షల కోసం మట్టి ఎలా సేకరించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. అధికారులు చెప్పినట్లు పరీక్ష చేయించి ఫలితాల ప్రకారం పంటల సాగు, ఎరువుల వాడకంలో మెళకువలు పాటిస్తాం.

– రేవెళ్ల శ్యామ్, రైతు

ఇప్పుడైతేనే మేలు..



భూసార పరీక్షలకు ఇది అనుకూలమైన సమయం. రైతులు తమ పొలాల్లో మట్టిని ల్యాబ్‌కు పంపిస్తే 2–3 రోజుల్లోనే ఫలితాలు వస్తాయి. తద్వారా రైతులు తమ భూమిల్లోని పోషక విలువలు తెలుసుకోవచ్చు. ఆపై అవసరమున్నంత మేర ఎరువులను ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

– కరుణ, ఏవో, గొల్లపల్లి

గుడుంబా పట్టివేత

బుగ్గారం: మండలంలోని గోపులాపూర్‌లో గుడుంబా విక్రయిస్తున్న ఓ మహిళ వద్ద నుంచి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలోని తనిఖీలు చేపట్టగా, పల్లపు వెంకటవ్వ అనే మహిళ దగ్గర నిల్వ ఉంచిన గుడుంబాను స్వాధీనం చేసుకుని 200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా గుడుంబాను తయారు చేసినా విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆదివారం అనురాధ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పిల్లలు, గుండె వైద్య నిపుణులు పూదరి శ్రీనాథ్, శ్రావణి, కౌశిక్ పాల్గొని పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసం రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

మల్లన్న జాతరలో ప్రభుత్వ విప్ పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్

కథలాపూర్: మండలంలోని సిరికొండలో జింక మల్లన్న జాతర ఉత్సవాల్లో ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ప్రభుత్వ విప్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు మ్యాదరవేణి రాజు, ఎం.డీ హఫీజ్, ముంజ జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ప్రారంభిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

బుగ్గారం: మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటుకు తోడ్పాటు అందించిన స్థానిక నాయకుడు తాడెపు లింగన్నను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వేముల సుభాష్, నగునూరి నర్సాగౌడ్, చుక్క గంగారెడ్డి, జంగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేయాలి


జైనాలో మాట్లాడుతున్న బంగారు లక్ష్మణ్

ధర్మపురి: కేంద్రప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేసి, ప్రజలకు వివరించాలని అసెంబ్లీ కోకన్వీనర్ బండారు లక్ష్మణ్ అన్నారు. మండలంలోని జైనా గ్రామంలో ఆదివారం మండల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు బూత్ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి: కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటా ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపునకు కృషి చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. పెగడపల్లిలో మండల బీజేపీ ప్రధాన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పీఎం నరేంద్ర మోదీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని వాటిని ప్రజలకు వివరించి అర్హులైన ప్రజలు లబ్ధిపొందేలా చూడాలని వారు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు మోహన్‌రెడ్డి, బాబు, తిరుపతి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ


భూమిపూజలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

సారంగాపూర్: మండలంలోని నాగునూర్‌లో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంచందర్‌రావు, మాజీ సర్పంచ్ నారాయణ, రవి, నాయకులు జలందర్, గంగాధర్, శంకర్, మల్లన్న, మహేశ్, అంబేడ్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల: ముత్యంపేట కొండగట్టు సబ్‌స్టేషన్‌లో పరిధిలోని కొండగట్టు, సర్వాపూర్, బల్వంతాపూర్ గ్రామాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నామని, రామన్నపేట ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు.

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్,తాట్లావాయి,ఇటిక్యాల సబ్‌సేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్నాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అర్జున్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అడ్లూరి

పెగడపల్లి:మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. ఎల్లాపూర్, నామాపూర్, పెగడపల్లి ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేందర్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములుగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, ఏడుమోటలపల్లి మాజీ సర్పంచి ఇస్లావత్ రవినాయక్, నాయకులు పాల్గొన్నారు.